క్లుప్తంగా

సీసీరోడ్డు పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

కథలాపూర్: మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం నిధులు రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను జెడ్పీ చైర్‌పర్సన్ వసంత బుధవారం పరిశీలించారు. సీసీరోడ్డు పనులు నాణ్యతగా చేయించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆమె వెంట మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జెడ్పీటీసీ భూమయ్య, సర్పంచ్ స్వామి, ఎంపీటీసీ రమేశ్, గణేశ్, మహేందర్ పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనృసింహస్వామి జాతర



ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్ల గ్రామంలో శ్రీలక్ష్మీనృసింహస్వామి జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.

లక్ష్మీవేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు



ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండలో ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శ్రీఆంజనేయస్వామి, గరత్మంతుడు స్వామి విగ్రహాలను సర్పంచు దొంతుల శ్యామల, ఎంపీటీసీ పొనకంటి వెంకటి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. సాయంత్రం స్వామివారిని గ్రామ వీధుల గుండా ఊరేగించారు. ఉపసర్పంచ్ లక్ష్మణ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు దొమకొండ చిన్న రాజన్న, జోగ ధనుంజయ్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, చిన్నయ్య, దేవయ్య, అర్చకులు మధుర అన్వేష్ స్వామి, రామస్వామి పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ పనులు వేగవంతం చేయాలి



పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ చిట్టిబాబు

ధర్మపురి: అంబేడ్కర్ విగ్రహ పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు కోరారు. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా కమలాపూర్ రోడ్డు జాతీయ రహదారి పక్కన గతంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని అక్కడి నుంచి తీశారు. రోడ్డు మధ్యలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పనులను బుధవారం ఎంపీపీతో పాటు ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్ పరిశీలించారు. నాయకులు అనంతుల లక్ష్మణ్, జెట్టి రాజన్న, రాజేందర్ ఉన్నారు.

నాట్యమండలి కళాకారులకు సన్మానం



కళాకారులకు సన్మానం

ధర్మపురి: ధర్మపురిలోని శ్రీలక్ష్మీనృసింహ నాట్యమండలికి చెందిన కళాకారులను నూతన సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా బుధవారం ఘనంగా సన్మానించారు. 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ–రవీందర్ ఆధ్వర్యంలో 27 మంది కళాకారులను సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, నాయకులు ఎస్.దినేశ్, సాయిని సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలయం నిర్మాణానికి విరాళం

కథలాపూర్: మండలంలోని తుర్తి గ్రామంలోన ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి బుధవారం రూ.10వేలు విరాళంగా అందించారు. దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు



జగిత్యాలటౌన్: పంచాంగ శ్రవణంలో కాంగ్రెస్ నాయకులు



రాయికల్: ఇటిక్యాలలో పంచాంగ శ్రవణం



కథలాపూర్: చింతకుంటలో పంచాంగం వివరిస్తున్న అర్చకులు



కోరుట్ల: పంచాగ శ్రవణంలో నాయకులు



మల్లాపూర్: పాతదాంరాజుపల్లిలో..

జగిత్యాల జిల్లావ్యాప్తంగా బుధవారం శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలు ప్రజలు కోలాహలంగా జరుపుకున్నారు. ప్రధాన ఆలయాల్లో వేద పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలు ధరింపజేసి కుడుకల పేర్లు వేసి వేడుకలు జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొన్ని సంఘాలు ఉగాది పచ్చడి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఇబ్రహీంపట్నంలో ఉగాది పచ్చడి అందజేస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు



మెట్‌పల్లి: పచ్చడి పంపిణీ చేస్తున్న సంఘం నాయకులు



రాయికల్: ఆలూరులో సంప్రదాయ దుస్తుల్లో యువకులు



పెగడపల్లి శివాలయంలో భక్తుల సందడి

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ లక్ష్మీనారాయణ

మల్లాపూర్: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు మంగళవారం రాత్రి మండలంలోని గుండంపల్లిలో జగిత్యాల పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాత జనచైతన్య ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, అటువంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు. నేరాల నియంత్రణకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం కళాజాత బృందం ప్రదర్శనలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఎస్సై నవీన్‌కుమార్, సర్పంచ్ దనరేకుల మల్లు, ఎంపీటీసీ మామిడి మంజుల, ఉపసర్పంచ్ వేణు, నాయకులు దనరేకుల సంతోష్‌యాదవ్, మామిడి లక్ష్మారెడ్డి, తోట్ల శంకరయ్య, ఇర్రి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గుట్టరాజేశ్వరస్వామి ఊరేగింపు సేవ

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తుంగూర్ గుట్ట రాజేశ్వరస్వామి ఊరేగింపు సేవ బుధవారం కనుల పండువగా సాగింది. నూతన తెలుగు సంవత్సర ఉగాది సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు కొండపై నుంచి గ్రామంలోకి పల్లకితో తీసుకువచ్చి ఊరేగింపు సేవ నిర్వహించారు. సర్పంచ్ గుడిసె శ్రీమతి, ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి, ఉపసర్పంచ్ పూదూరి రమేశ్, ఆలయ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్ ఉన్నారు.

రాష్ట్రంలో నయా నైజాం పాలన



మాట్లాడుతున్న సత్యం

పెగడపల్లి: రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చూస్తే నయా నైజాం పాలన సాగిస్తుందన్న విధంగా తయారైందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మ్రరిపల్లి సత్యం విమర్శించారు. ఈ మేరకు పెగడపల్లిలో బుధవారం పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అనుసరిస్తున్న నియంత ధోరణిని ప్రశ్నిస్తున్న తీన్మార్ మల్లన్న, మరో సీనియర్ జర్నలిస్టు విట్టల్, మరికొంత మంది జర్నలిస్టులను పోలీసులు అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొమురెల్లి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, నాయకులు మోహన్‌రెడ్డి, కిషోర్, గంగాధర్, బాబు, నరేందర్, రాజు, తిరుపతి, రామ్, మల్లేశం, సతీశ్, లతీశ్ పాల్గొన్నారు.

అలరించిన ఎడ్లబండి పోటీలు



బహుమతి అందిస్తున్న రమణారావు

సారంగాపూర్: ఉగాది పండుగను పురస్కరించుకొని 15 ఏళ్లుగా ఎడ్లబండి పోటీలు నిర్వహిస్తున్నట్లు బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ గోనె రమణారావు (వెంకటేశ్వర్‌రావు) అన్నారు. ఈ మేరకు బుధవారం ఉగాది వేడుకల్లో భాగంగా బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ కొండ కింద రైతులకు ఎడ్లబండి పోటీలను నిర్వహించారు. ఎడ్లబండి పోటీల్లో జగిత్యాల జిల్లాతో పాటు పక్క జిల్లాలకు చెందిన రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గొల్లపల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన పింజర్ల కొమురయ్య మొదటి బహుమతి కింద రూ.5500, మంచిర్యాల జిల్లాకు చెందిన ఏదుల రాజశేఖర్ ద్వితీయ బహుమతి రూ.3వేలు, గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్‌కు చెందిన ఉష్కమల్ల తిరుపతి మూడో బహుమతికి రూ.2వేల నగదు ప్రోత్సాహకం గెలుచుకున్నారు. సర్పంచ్ గర్షకుర్తి శిల్ప, రిక్కల ప్రభాకర్, శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ చైర్మన్ నేరెల్ల సుమన్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ, ఆలయ అర్చకులు వొద్దిపర్తి చిన్న సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు కాసం మల్లేశం, నాయకులు వొల్లాల శేఖర్, గుర్రం రవి, ఎనగంటి శ్రీచరణ్ పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం కార్యవర్గం ఎన్నిక



సమావేశంలో పాల్గొన్న సంఘం సభ్యులు

మెట్‌పల్లి: ఇబ్రహీంపట్నానికి చెందిన 60 పద్మశాలీల కుటుంబాలు మెట్‌పల్లి పట్టణంలో స్థిరపడ్డాయి. వీరంతా కలిసి బుధవారం మెట్‌పల్లి–ఇబ్రహీంపట్నం పద్మశాలీ సంఘంగా ఏర్పడి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మార్గం గంగాధర్, ఉపాధ్యక్షుడిగా మానపత్రి భూపతి, కార్యదర్శిగా రాపెల్లి శశిధర్, కోశాధికారిగా మానాల ప్రతాప్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భయంభయంగా ప్రయాణం



శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి

- ప్రమాదకరంగా బ్రిడ్జి
- నిధులు లేక నిర్మాణానికి నోచుకోని వైనం

జగిత్యాలరూరల్: జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మోతె గ్రామపంచాయతీ.. నిధులు సరిపోక అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రామంలో ప్రధానంగా సీసీరోడ్లు, మురికికాలువలకు మరమ్మతు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు ప్రధానంగా గ్రామానికి వెళ్లేందుకు ఊరుబయట నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో మోతె గ్రామస్తులతో పాటు, వెల్దుర్తి, గొల్లపల్లె ప్రజలు భయంభయంగా ప్రయాణం చేస్తున్నారు. గ్రామానికి చేరుకోవాలంటే ఈ బ్రిడ్జిపైనే ప్రయాణించాలి. దీంతో ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ భయంభయంగా వెళ్తున్నారు. భారీ వాహనాలు వెళ్తున్నప్పుడు వంతెనలు ఊగినట్లు అవుతుండడంతో ఎప్పుడు కూలుతుందోనని భయాందోళన చెందుతున్నారు. అలాగే గ్రామం నుంచి ఎస్సారెస్పీ కాలువ వెళ్తుండటంతో నీటి సరఫరా నిలిచినప్పుడు దాంట్లో చెత్త పడేసినప్పుడు దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో పాటు మిషన్ భగీరథ పెద్ద పైప్‌లైన్ వెళ్లడంతో ఎస్సీ కాలనీ ప్రాంతంలో లీకై నప్పుడు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు సమస్య పరిష్కరించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



విగ్రహాల ఊరేగింపులో భక్తులు

కోరుట్లరూరల్: మండలంలోని వెంకటాపూర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్ తోట శారదాలింగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యంరావు, ఉపసర్పంచ్ ముస్తఫా, వేంకటేశ్వర ఆలయ చైర్మన్ రాజేశ్ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

వెల్గటూర్: మండలంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి పలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి 3.20 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట 7వ నెంబర్ రాష్ట్ర రహదారి నుంచి ఎండపల్లి ఎస్సీ కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.80లక్షలు, కిషన్‌రావుపేట 7వ నెంబర్ రాష్ట్ర రహదారి నుంచి నరసింహస్వామి ఆలయం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.25లక్షలు, పాతగూడూర్ నుంచి కొత్తపేట వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1.65 లక్షలు, పిడబ్ల్యూడి రోడ్డు రాంనూర్ నుంచి ఆర్‌అండ్ఆర్ కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.50లక్షల నిధులు మంజూరైనట్లు మంత్రి వెల్లడించారు. మండలంలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపించి, నిధులు మంజూరు చేయించిన మంత్రికి మండల నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఎండపల్లి ప్రెస్‌క్లబ్ కార్యాలయం ప్రారంభం

వెల్గటూర్: నూతనంగా ఏర్పడిన ఎండపల్లి మండలంలో ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని బుధవారం సీనియర్ పాత్రికేయులు చుక్క గంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్, ఎంపీటీసీ గాజుల మల్లేశం, పాత్రికేయులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

మెట్‌పల్లి: మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా బొడ్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు బుధవారం సంఘ భవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బొడ్ల ఆనంద్, సుతారి భూమారెడ్డిని ఎన్నుకున్నారు.

అందరికీ శుభాలు కలగాలి



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెప్తున్న నాయకులు

జగిత్యాల: శోభకృత్ నామ సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. ఈ మేరకు బుధవారం ఉగాది పండుగను పురస్కరించుకుని మాట్లాడారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, శోభకృత్ సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. పలువురు నాయకులు ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

రాయికల్: ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సూచించారు. ఈ మేరకు రాయికల్ మండల యువజన విభాగం అధ్యక్షునిగా వెంకటేశ్‌గౌడ్ నియామకం కాగా బుధవారం ఎమ్మెల్యేను కలిశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలారి రాజేశ్, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు దొంతి నాగరాజు, కోఆప్షన్ సభ్యులు ముఖీద్, నాయకులు సురేందర్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

యువత, రైతు బాగుంటేనే అభివృద్ధి బాటలు



మాట్లాడుతున్న గోలి మోహన్

కథలాపూర్: యువత, రైతు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ నేత, ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పెగ్గెర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని, యువత ఉపాధి రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు మంచి ఉపాధి కోసం ఆద్య గోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ ఇప్పించి గల్ఫ్ దేశాల్లో ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించామని చెప్పారు. గ్రామంలో అన్నదానం కోసం 10 క్వింటాళ్ల బియ్యం అందించినందుకు గోలి మోహన్‌ను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ జవిడి ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ బాదినేని రమేశ్, ఆలయ కమిటీ చైర్మన్ పాల్తెపు గంగారాం, గాజ ప్రభాకర్, ఆకుల నర్సయ్య, పోకతోట రాజం పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ ఉచిత నమోదు శిబిరం

రాయికల్: పట్టణంలోని 11వ వార్డులో ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ఆయుష్మాన్ భారత్ ఉచిత నమోదు శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్యసేవలు అందుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. సామల్ల సతీశ్, నవీన్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్రధాన రహదారి



ధర్మపురి మండలం నక్కలపేట మూలమలుపు వద్ద దెబ్బతిన్న రహదారి

బుగ్గారం: ధర్మపురి నియోజకవర్గ కేంద్రం నుంచి కలమడుగు వంతెన మీదుగా మంచిర్యాల జిల్లాలోని జన్నారం వరకు వెళ్లే రాష్ట్ర రహదారిపై అనేక చోట్ల గుంతలు ఏర్పడి ప్రమాదరకంగా మారింది. గోదావరికి రెండువైపులా గల జగిత్యాల–మంచిర్యాల జిల్లాల్లోని ప్రజల మధ్య సామాజిక, సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడంలో ఈ రహదారి ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ఈ రహదారిపై అనేక చోట్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే పలు ప్రమాదాలు సంభవించాయి. అధికారులు తగిన చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ఆయుష్మాన్ భారత్ పేదలకు వరం



సెంటర్‌ను పరిశీలిస్తున్న మాజీ చైర్‌పర్సన్ శ్రావణి

జగిత్యాలరూరల్: ఆయుష్మాన్ భారత్ పేదలకు వరమని, మెరుగైన వైద్యం కోసం ఆయుష్మాన్ భారత్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, బీజేపీ నాయకురాలు బోగ శ్రావణి అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని బాలపల్లి గ్రామంలో ఆయుష్మాన్ భారత్ యోజన ఉచిత దరఖాస్తుల నమోదు సెంటర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, శ్రీనివాస్, ఉదయ్, మల్లారెడ్డి, తేజ, అజయ్, సతీశ్, రవి పాల్గొన్నారు.